132
ధారావాహిక



**జరిగిన కథ :** ఓరుగల్లుపై దండెత్తి వచ్చిన మహాదేవుణ్ని.. దేవగిరిదాకా తరిమితరిమి కొట్టింది రుద్రమ. దేవగిరి కోటను సర్వనాశనం చేసింది. ఆడదని చులకనగా చూస్తే.. ఫలితం ఇలా ఉంటుందని అందరికీ అర్థమయ్యేలా చాటి చెప్పింది. రుద్రమ విజయ వార్తలన్నీ వింటున్న గణపతిదేవుని ఆనందానికి హద్దులు లేవు. ఒకనాడు.. శివనామ పారాయణ వింటూ ప్రశాంతంగా శివ సాయుజ్యం చెందాడు గణపతిదేవుడు. అరవై మూడు వత్సరాల ఆయన అద్భుత పాలనా స్వర్ణయుగంలో తేలియాడుతున్న ఆంధ్రనగరి.. దుఃఖ సాగరమయ్యింది. తెలుగువాడు ఎక్కడున్నా కంటతడి పెట్టాడు.

# జాయ సేనాపతి

చారిత్రక కాల్పనిక నవల


మత్తి భానుమూర్తి ...
99893 71284


## గణపతిదేవుని

ఆఖరి వీక్షణాల కోసం.. ప్రజలు కన్నీటితో రాజధానికి పోటెత్తారు. ఓరుగల్లు అంతా.. ఇసుకవేస్తే రాలనంత జనం.

చివరిరోజు పురజనుల వరుసలో.. జాయపకు చిన్ననాటి మిత్రులు కనిపిస్తున్నారు. పోయినవారు పోగా ఉన్నవారంతా వృద్ధులయ్యారు.. ఒకరినొకరు గుర్తుపట్టారు. రోదిస్తూ చూస్తున్నారు. దూరంగా ఓ మహిళను చూసి నోట మాటరాక భ్రాన్పడిపోయి చూస్తున్నాడు జాయప.

ఆమె?.. ఆమె! అనుమానం లేదు.

ఆమె ఆమె!! కాకతి!

కళ్లు చికిలించి చూశాడు. కాకతి.. తలనెరసి వృద్ధాప్యపు క్రీనీడలో.. తననే చూస్తోంది రెప్పవెయ్యకుండా.

నిజమా.. భావనా! ప్చ్.. ఏమో!

కళ్లు మూసుకున్నాడు జాయప.

జీవితమంతా కలిసి ఉందామనుకున్నారు.. ప్చ్..

ఏమైంది!? కలిసే ఉందిగా! జీవితమంతా పెనవేసుకుని.. జీవితాన్నంతా ఆక్రమించుకుని.. లేదన్న బాధ లేదన్నట్లు.. ఉన్నదన్న తృప్తిలో నిండుగా ఉంది..

వరుస తప్పి జాయసేనాపతి వద్దకు వచ్చింది.

వణుకుతున్న చేతులతో.. అతని వణుకుతున్న శరీరాన్ని స్పృశించింది.

అరవై ఏళ్లనాటి పాతస్పర్శ.. కొత్తగా!

ఇద్దరూ కంపనతో లిప్తకాలం వణికిపోయారు.

తూలిపోకుండా ఒకరినొకరు పట్టుకున్నారు.. ఏమిటిది.. నిజమేనా.. కాదుకదా భ్రమ??!

సభ్యప్రపంచం మొత్తం నిశ్శబ్దనీరవంలో.. సృష్టి ముందటి చీకటిలో ఉన్నట్లు.. కొన్ని లిప్తలపాటు!!

రుద్రమ అభ్యర్థనతో వేదికపై ఉన్న గణపతిదేవుని పార్థివదేహాన్ని రెండుచేతులతో ఎత్తుకున్నాడు జాయపుడు. ఆ పుణ్యమూర్తిని పాతిక అశ్వాలు పూన్చిన మహా